సాక్షి
బాపట్ల
బుధవారం । 10 । ఏప్రిల్ । 2024




అగస్త్యేశ్వరస్వామి కల్యాణం

వెల్లటూరు(భట్టిప్రోలు): ఉగాది సందర్భంగా వెల్లటూరులోని అగస్త్యేశ్వరస్వామి వారికి మంగళవారం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శివ కల్యాణం జరిపించారు.



హైకోర్టు జడ్జి పూజలు

పొన్నూరు: పట్టణంలోని సహస్ర లింగేశ్వర స్వామి ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు దంపతులు స్వామివారిని దర్శించుకుని పూజలుచేశారు.



న్యూస్‌రీల్

అమ్మవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి



పిట్టలవానిపాలెం : చందోలులోని శ్రీ బగళా ముఖిఅమ్మవారిని రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి టి.మల్లిఖార్జునరావు మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం తరపున ఆలయ కార్య నిర్వహణాధికారి జి.నరసింహమూర్తి పూర్ణకుం భంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. వారి వెంట ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మోదుగుల ప్రభా కర్‌రెడ్డి, బాపట్ల సబ్ జడ్జిలు జి.వాణి, పవన్, బాపట్ల పీడీఎం కోర్టు జడ్జి రాజశేఖర్, రూరల్ సీఐ హజరత్‌బాబు, చందోలు ఎస్‌ఐ అని ల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే ఆర్కే వాహనాలు తనిఖీ



మంగళగిరి: మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృ ష్ణారెడ్డి(ఆర్కే) వాహనాలను పోలీసులు తని ఖీలు నిర్వహించారు. సోమవారం రాత్రి ప్రచారం ముగించుకుని పెదకాకాని వెళ్తుండగా నగర పరిధిలోని కాజ టోల్‌గేట్ వద్ద పోలీసులు ఎమ్మెల్యే ఆర్కే వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహించారు. ఎమ్మెల్యే పోలీసు లకు సహకరించారు. వాహనాలలో ఎన్నికలు నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి వస్తువులు, లభించకపోవడంతో పోలీసులు వెంటనే వాహ నాలు పంపారు.

వైభవంగా అడవిపేరంటాళ్లమ్మ తిరునాళ్ల



శావల్యాపురం: ఉగాదిని పురస్కరించుకొని మండలంలోని శానంపూడి శివారు బొందిలి పాలెంలో అడవిపేరంటాళ్లమ్మ తిరునాళ్ల అత్యంత భక్తిశ్రద్ధలతో మంగళవారం నిర్వహిం చారు. దేవాలయ ప్రాంగణంలో మహిళ లు పొంగిలి పొంగించి, అమ్మవారికి నూతన వస్త్రాలు, గాజులు, పసుపు, కుంకుమ సమ ర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. చిన్నా రులు మొక్కుబడి ప్రభలతో తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకున్నారు. అమ్మవారి మూలవి రాట్‌ను పట్టువస్త్రాలతో అలంకరణ చేసి విశేష పూజలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నర సరావుపేట పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ పి.అని ల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనా యుడు కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని ఆలయ ట్రస్టు చైర్మన్ సోమేపల్లి వీరాం జనేయులు, సర్పంచ్ చింతా విజయ్‌కుమార్, దేవదాయ శాఖ అధికారి పి.వెంకటరెడ్డి, అమ్మి రెడి శ్రీనివాసరెడ్డిలు సత్కరించారు. ఇరు రాష్ట్రాల నుంచి భక్తులు వేల సంఖ్యలో అమ్మ వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్ పర్యవేక్షణలో స్థానిక ఎస్‌ఐ చల్లా రవికృష్ణ శాంతిభద్రతలు పర్యవేక్షించారు. పలు సంస్థలు అన్నదానం సంతర్పణ చేశాయి. శ్రీరామా పబ్లిక్ స్కూలు సారధ్యంలో తాగునీటి శిబిరం ఏర్పాటు చేశారు.

చాగంటివారిపాలెంలో...

ముప్పాళ్ల: మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ జగన్నాథస్వామి వారి ఆలయంలో ఉగాది సందర్భంగా తిరునాళ్ల నిర్వహించారు. ప్రభలను నిర్మించి ఊరేగింపుగా ఆలయం వద్దకు తరలించి మొక్కులు తీర్చుకున్నారు.



మేమంతా సిద్ధం

నేడు పిడుగురాళ్లలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భారీ బహిరంగ సభ

- పెద్ద ఎత్తున ప్రజలు రానున్న దృష్ట్యా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన వైఎస్సార్ సీపీ నేతలు
- వేదిక ముందు భాగంలో పార్టీ ఎన్నికల గుర్తు ఫ్యాన్ ఆకారంలో వాక్ ర్యాంపు. గ్యాలరీలు
- సభ ఏర్పాట్లను పరిశీలించిన గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి
- గంటవారిపాలెం నుంచి బస్సుయాత్ర ఉదయం 9 గంటలకు ప్రారంభం
- మధ్యాహ్నం పిడుగురాళ్ల బైపాస్ మీదుగా సభా ప్రాంగణం అయ్యప్పనగర్ బైపాస్ వద్దకు రాక
- రాత్రికి సత్తెనపల్లి నియోజకవర్గం ధూళిపాళ్లలో బస



పిడుగురాళ్ల పట్టణ శివారు అయ్యప్పనగర్ బైపాస్ వద్ద మేమంతా సిద్ధం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

సాక్షి, నరసరావుపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణ శివారు అయ్యప్పనగర్ బైపాస్ వద్ద బుధ వారం మధ్యాహ్నం 3.30 గంటలకు భారీ బహిరం గ సభ నిర్వహించనున్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున హాజరుకానున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు పూర్తి చేశారు. వేదిక ముందు భాగంలో పార్టీ ఎన్నికల గుర్తు ఫ్యాన్ ఆకారంలో వాక్ ర్యాంపును ఏర్పాటు చేశారు. వేదిక ముందు గ్యాలరీలు నిర్మించారు. సభ ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మంగళవారం పరిశీలిం చారు. ఈ సభ ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేసిన మేలును వివరించనున్నారు. ప్రతిపక్ష కూటమి కుట్ర లను ఎండగట్టే అవకాశం ఉంది. సీఎం వైఎస్ జగన్ ప్రసంగం ప్రత్యక్షంగా వినేందుకు లక్షలాది మంది ప్రజలు పిడుగురాళ్ల సభకు తరలిరానున్నారు.



సభా ప్రాంగణంలో ఏర్పాటుచేసిన బారికేడ్లు

గంటావారిపాలెం నుంచి ధూళిపాళ్ల వరకు...

మేమంతా సిద్ధం బస్సు యాత్ర బుధవారం ఉదయం 9 గంటలకు గంటావారిపాలెం బస ప్రాం తం నుంచి మొదలు కానుంది. బాపట్ల జిల్లా పుట్ట వారిపాలెం, సంతమాగులూరు క్రాస్ మీదుగా యాత్ర సాగి, రొంపిచర్ల మండలం అన్నవరప్పాడు వద్ద తిరిగి పల్నాడు జిల్లాలోకి ప్రవేశించనుంది. అక్కడి నుంచి రొంపిచర్ల క్రాస్, విప్పర్ల, నకరికల్లు మీదుగా యాత్ర సాగుతుంది. దేవరంపాడు క్రాస్ వద్దకు చేరుకున్న అనంతరం భోజన విరామం తీసుకోనున్నారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి పిడుగురాళ్ల బైపాస్ మీదుగా మధ్యాహ్నం 3.30 గంటలకు అయ్యప్పనగర్ బైపాస్ చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన సభా వేదిక నుంచి సీఎం వైఎస్ జగన్ ప్రసంగించను న్నారు. సభ అనంతరం కొండమోడు జంక్షన్, అను పాలెం, రాజుపాలెం, రెడ్డిగూడెం మీదుగా ధూళిపాళ్ల వద్ద ఏర్పాటు చేసిన రాత్రి బసకు యాత్ర చేరుకుంటుంది. ఈ క్రమంలో బస్సు యాత్ర సుమారు 77 కిలోమీటర్ల మేర సాగనుంది.

గంటావారిపాలెంలోనే ఉగాది వేడుకలు...

ఉగాది సందర్భంగా మంగళవారం బస్సు యాత్రకు విరామం ఇచ్చారు. దీంతో శావల్యాపురం మండలం గంటావారిపాలెం వద్ద ఏర్పాటు చేసిన రాత్రి బస వద్దే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారు. మంగళవారం ఉదయం వేదపండితులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దంపతులకు ఆశీర్వచ నాలు అందజేశారు. పండితులు శాలువా కప్పి, అక్షింతలు చల్లారు. ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనా యుడు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచేలా మేమంతా సిద్ధం సభ...

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిడుగురాళ్లకు ఎప్పు డెప్పుడు వస్తారా అని ఈ ప్రాంత ప్రజలు వేచి చూస్తున్నారు. తమ అభిమాన నేతను చూడాల ని, మాటలు వినాలని ఆతృతగా ఉన్నారు. సభలో ఆయన చెప్పే మాటలను ప్రజలకు చేరవేసి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఘనవిజయం సాధించేందుకు పార్టీ అభిమా నులందరూ సిద్ధంగా ఉన్నారు. ఈ సభకు మూడు లక్షల మందికి పైగా హాజరుకాను న్నారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా, చరిత్రలో నిలిచేలా మేమంతా సిద్ధం సభ జరగ నుంది. ఈ సభకు భారీగా హాజరై, చరిత్రలో నిలిచే సభలో తాముా భాగస్వామ్యం కావాలని పల్నాడు ప్రజలు ఎదురుచూస్తున్నారు.

– కాసు మహేష్‌రెడ్డి, ఎమ్మెల్యే, గురజాల

సభా వేదిక పరిశీలించిన ఎస్పీ

మేమంతా సిద్ధం సభ జరిగే ప్రాంగణాన్ని ఎస్పీ బిందుమాధవ్ మంగళవారం ఇంటిలిజెన్స్ అధికా రులతో కలసి పరిశీలించారు. భద్రతపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఆదేశాలు జారీ చేశారు. అలాగే బస్సు యాత్ర మార్గంలో ప్రజలు వేచి ఉండే ప్రాంతాలను పరి శీలించి అధికారులకు సూచనలు చేశారు. అవసర మైన చోట వాహనాల మళ్లింపు చేపట్టి, అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు.



మేమంతా సిద్ధం సభ ఏర్పాట్లను పరిశీలించి సూచనలిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- బృగుబండ చెన్నకేశవస్వామి ఆలయంలో ఉగాది పూజలు



మంత్రి అంబటి రాంబాబుకు ఆశీర్వచనం అందజేస్తున్న పూజారి

సత్తెనపల్లి: రానున్న ఏడాది అంతా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆకాంక్షించారు. క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సత్తెనపల్లి రూరల్ మండల పరిధిలోని బృగుబండ గ్రామంలో చెన్నకేశవ స్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ అందరి హృదయా ల్లోనూ సుఖ, సంతోషాలు వెల్లివిరియాల న్నారు. పేదల పక్షాన నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ రెండోసారి అధికారంలోకి రావాలని ఆయన స్వామివా రిని వేడుకున్నారు. ప్రజలకు మేలు జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాయపాటి పురు షోత్తమరావు, వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్లం విజయభాస్కర రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలుకా జైపాల్, ఎంపీపీ షేక్ ఎలవర్తిపాటి జైబూన్ బీ, జెడ్పీటీసీ సభ్యురాలు సంకటి నాగేశ్వ రమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అన్న దాసు శ్రీనివాసరావు, సర్పంచ్ గండు పద్మా వతి, నాయకులు నల్లబోతు శివనారాయణ, ఇనుకొల్లు దేశిబాబు, గండు సాంబశివరావు, తులం కొండలు, చందూ సాంబశివరావు, దుగ్గి రాంబాబు, అంకాలరావు, కొరివి అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విజయాలతో అభివృద్ధి వైపు పయనించాలి

జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్

బాపట్ల: జిల్లా ప్రజలంతా సిరి సంపదలు, ఆయురా రోగ్యాలు, విజయాలతో అభివృద్ధి వైపు సాగాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆకాంక్షిం చారు. క్రోధి నామ తెలుగు నూతన సంవత్సరం ఉగాది వేడుకలు బాపట్ల జిల్లా కలెక్టరేట్లో మంగళ వారం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధం గా మంగళ వాయిద్యాలు, మేళ తాళాలతో దేవ దాయ శాఖ అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. వేద పండితులు పంచాంగ శ్రవణం చేశారు. ఉగాది పండుగ సందర్భంగా ప్రకటించిన ఉగాది పురస్కారాలతో ముగ్గురు అర్చకులను జేసీ సత్క రించారు. పండుగ సందర్భంగా తయారు చేసిన ఉగాది పచ్చడి, పంచాంగాలను పంపిణీ చేశారు. జేసీ మాట్లాడుతూ దిన దినాభివృద్ధిలో బాపట్ల జిల్లా ముందుకు వెళ్లాలంటే ప్రజలంతా భాగస్వా ములు కావాలన్నారు. పాడిపంటలు మరింత వృద్ధి చెందాలని, ప్రజలు ఆనందంగా గడపాలని కోరారు. తెలుగు నూతన సంవత్సరం ప్రారంభం నుండే కొత్త లక్ష్యాలు, విజయాలవైపు అడుగులు వేయాలన్నారు. ఉగాది పండుగ ప్రజల జీవి తాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, దేవదాయ శాఖ డిప్యూటీ ఇన్ స్పెక్టర్ శ్యామల, పర్యవేక్షకులు రమేష్ నాయక్ పాల్గొన్నారు.



వేద పండితులను సన్మానిస్తున్న జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్

వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలి



ఎమ్మెల్యే బలరాం, అభ్యర్థి వెంకటేష్ సమక్షంలో పార్టీలో చేరిన బచ్చులవారిపాలెం నాయకులు

- ఎమ్మెల్యే కరణం, వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్
- వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు పార్టీలో చేరిక

చీరాల టౌన్: రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధితో పాటుగా చీరాలలో చేపట్టిన సంక్షేమ పనులకు ఆక ర్షితులై టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరిన ప్రతి ఒక్కరూ పార్టీ విజయాని కృషి చేయాలని ఎమ్మెల్యే కరణం, అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం వేటపాలెం మడలంలోని బచ్చులవా రిపాలేనికి చెందిన తెలుగుదేశం పార్టీకి చెందిన 75 కుటుంబాలు ఆ పార్టీని వీడి ఎమ్మెల్యే కరణం బల రాం, వెంకటేష్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరిని పార్టీలోకి ఆహ్వానించి పార్టీ బలో పేతానికి, ఎన్నికల్లో విజయానికి చేపట్టాల్సిన అం శాలపై పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదేళ్లలో చీరాలతో పాటుగా రాష్ట్రంలో జనరంజక పాలన చేసిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన నచ్చి టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరడం శుభ పరిణామమన్నారు. మేనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో చీరాల ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్, ఎంపీగా నం దిగం సురేష్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాల న్నారు. గత ఐదేళ్లలో చీరాలలో జరిగిన అభివృద్ధి పనులను గుర్తుంచుకోవడంతో పాటుగా సంక్షేమ పథకాలను అర్హతే ప్రామాణికంగా అందించిన జగనన్న పాలనను మళ్లీ తీసుకువచ్చేందుకు అం దరం సమష్టిగా పాటుపడాలన్నారు. వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో పల్లగర్ల బాలకృష్ణ, సురేష్, ఆదిశేషు, తలారి నాగార్జున, విజయ్, వసంతరావు, చప్పిడి హరీష్, కోటి, బాబు, బంగారుబాబు, వెం కటేష్ ఉన్నారు.

శాంతినగర్ నాయకుల మద్దతు

వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్‌ను ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపేంత వరకు తాము నిశ్శ్రమించమని దేశాయిపేటలోని శాంతినగర్ నాయకులు హామీ ఇచ్చారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్‌ను కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మద్దతు ఇచ్చిన వారిలో గోదిన కోటిలింగం, ఒట్టి రంగ నాథం, కొప్పోలు వెంకట నారాయణ, మోహ న్‌బాబు, గొలుకుల శివప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, కిషోర్, రంగయ్య, అన్నం లోకేష్, సుబ్బారాయుడు ఉన్నారు.

టీడీపీ డీలా

- అధికార పార్టీతో పోటీపడలేం
- బీజేపీతో పొత్తు పుట్టిముంచింది
- వలంటీర్లను తప్పించడం దెబ్బకొట్టింది
- పింఛన్ దారులతోపాటు ప్రజల్లో వ్యతిరేకత
- సంక్షే పథకాల ఓట్లు వైఎస్ జగన్‌కే
- అధికార పార్టీ వైపే మహిళలు
- టీడీపీ నేతల్లో అంతర్మథనం



సాక్షి ప్రతినిధి, బాపట్ల: టీడీపీ చతికిలపడుతోంది. ఇప్పటికే వైఎస్సార్ సీపీ అభ్యర్థులు ఎన్నికల ప్రచా రంలో దూసుకుపోతున్నారు. కూటమి అభ్యర్థులు కదనరంగంలో రాలేకపోతున్నాయి. అందుకు కారణం ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది క్షేత్రస్థాయిలో పరిస్థితులు ప్రతికూలంగా మారుతున్నాయి. అన్నివర్గాలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తోంది. ఇది జీర్ణించుకోలేని కూటమి పార్టీలు ప్రభుత్వ పథకాలు ఇంటివద్దకు చేరుస్తున్న వలంటీర్ల వ్యవస్థపై వగబ ట్టాయి. వారిని నిలిపి వేయాలని ఎన్నికల కమిషన్‌కు పదేపదే ఫిర్యాదులు చేశాయి. దీంతో ఎన్నికల కమి షన్ ఎన్నికలు ముగిసే వరకు వలంటీర్లను పక్కన పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ పథకా లను ఇంటి వద్దకు చేరుస్తున్న వలంటీర్లను అడ్డుకోవ టంతో పచ్చ పార్టీతో పాటు కూటమి పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీనికి తోడు టీడీపీ, జనసేన పార్టీలతో బీజేపీ జతకట్టడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇది ఈ ఎన్నికల్లో ప్రతిఫలించనుంది. ప్రజల్లో కూటమిపై వ్యతిరేకత, ఓటర్ల నుంచి సానుకూలత లోపించటంతో కూటమి అభ్యర్థులు మరింతగా డీలా పడిపోయారు.

బాపట్ల పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో రేపల్లె, అద్దంకి, పర్చూరు, చీరాలతో సహా నాలుగు అసెం బ్లీ స్థానాలను టీడీపీ గెలుచుకుంది. ఆ తర్వాత చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అధికార పార్టీకి మద్దతు పలికారు. ఐదేళ్లలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించటంతో ప్రజల్లో రెట్టింపు సానుకూలత ఉంది. పైగా జన సేన, బీజేపీతో కలిసి కూటమి కట్టిన పచ్చపార్టీ జిల్లాలో అటు జనసేనకు గానీ, ఇటు బీజేపీకి గానీ ఒక్కసీటు కేటాయించలేదు. బాపట్ల సీటు కోసం బీజేపీ ప్రయత్నించింది. చీరాల సీటు తమకు ఇవ్వాలని జనసేన గట్టిగానే కోరింది. కానీ టీడీపీ బాపట్ల జిల్లాలో ఒక్కసీటు కూడా ఆ రెండు పార్టీలకు కేటాయించలేదు. దీంతో జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు పచ్చపార్టీపై కొంత ఆగ్రహం తో ఉన్నారు. ముఖ్యంగా జనసేనకు అండగా ఉన్న కాపు సామాజిక వర్గం జీర్ణించుకోలేకపోతోంది. ఈ ఎన్నికల్లో వారు టీడీపీ అభ్యర్థులకు సహకరించే పరిస్థితులు కనిపించటం లేదు. కూటమి పార్టీల నుంచే సహకారం అందక పోవటంతో పచ్చపార్టీ అభ్యర్థులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.

అధికారపార్టీపై సానుకూలత...

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు. రైతులు, మహిళలు, కార్మికులు మొదలు అన్నివ ర్గాల పేదల కోసం ప్రవేశపెట్టిన అమ్మ ఒడి, సున్నా వడ్డీ, చేయూత, పింఛన్లు, డ్వాక్రా రుణాలు, ఇంటి స్థలాలు, పక్కాగృహాలు, రైతుభరోసా, ఉచిత పం టల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, యంత్ర పరికరాలు, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, పొలం వద్దే పంటల కొనుగోలు చేసి ప్రభుత్వం అండగా నిలిచింది. సచి వాలయ వ్యవస్థ ద్వారా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యస్థాపనకు నడుంబిగించింది. నాడు- నేడు ద్వారా కునరిల్లుతున్న పాఠశాలకు మహర్దశ కల్పిం చింది. అదే విధంగా వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. అందులో భాగంగా జిల్లాకు వైద్య కళాశాలను మంజూరు చేశారు. నవర త్నాలు ద్వారా అన్నివర్గాల ప్రజలకు ప్రభుత్వ పథ కాలను అందించి పేదల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసింది. వలంటీర్ల ద్వారా ఇంటివ ద్దకే అన్ని పథకాలు అందించింది. మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ప్రభుత్వం అన్ని పథకా ల్లోనూ ప్రాధాన్యం కల్పించింది. దీంతో అన్ని వర్గాల ప్రజలు రాబోయే ఎన్నికల్లోనూ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలిచేందుకు సన్నద్ధమయ్యారు.

చంద్రబాబు హామీలపై ఈసడింపు..

చంద్రబాబు గత పాలనను చూసిన ప్రజలు ఎన్నిరకాల ఉచితాలు ప్రకటించినా ఆయనను నమ్మే పరిస్థితి కనిపించడం లేదు. ఈ పరిణామాలతో ప్రతిపక్ష కూటమికి ఇప్పటికే దూరమయిన ఓటర్లు రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు పలికే పరిస్థితి లేదు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పరిస్థితులను పసిగట్టిన పచ్చపార్టీ అభ్యర్థులు ఈ పరిస్థితుల్లో అధికార పార్టీ అభ్యర్థులను ఎదుర్కోవటం సాధ్యం కాదని ఆందోళన చెందుతున్నట్లు తెలు స్తోంది. టీడీపీ, జనసేనలు బీజేపీతో జతకట్ట డం, అందరూ కలిసి వలంటీర్లను ప్రజలకు దూరం చేయడం తదితర కారణాలు రాబోయే ఎన్నికల్లో మరింత నష్టం చేయనుందని కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలే పేర్కొంటుండటం గమనార్హం.

మరింత గొప్ప పాలనకు ఈ ఉగాది నాంది

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

నెహ్రూనగర్: ఈ ఉగాది మరింత గొప్ప పాలనకు నాంది పలకబోతోందని, ఈ ఏడాది జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండ మెజా రిటీ సాధించి ఆంధ్రప్రదేశ్‌లో మరో గొప్ప సంచలన పాలన నమోదు కాబోతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుం టూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని అన్నారు. గుంటూరు చంద్రమౌళి నగర్‌లోని వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు. ఆమె స్వయంగా అం దరికీ ఉగాది పచ్చడి పంచి పెట్టారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు తెలుగు నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ఈ ఉగాది పండుగ పేదల గొప్ప భవిష్యత్‌కు పునాది కానున్నదని చెప్పారు. ఉగాది పండుగ షడ్రుచుల సమ్మేళనం అయితే.. జగ నన్న పాలన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలు, అగ్రవర్ణ పేదలు.. వర్గాల సమ్మేళనం అని పేర్కొ న్నారు. వీరందరికీ గొప్ప సంక్షేమం మళ్లీ అందాలం టే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన అవ సరం ఉందని వెల్లడించారు. ఇది క్రోధి నామ సం వత్సరం అని, పేదలంతా తమకు వ్యతిరేకంగా పెత్తందారుల కొమ్ము కాస్తున్న రాజకీయ పార్టీలపై ఆగ్రహం ప్రకటించబోతున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో పెత్తందారుల పార్టీలను ప్రజలు చిత్తుచి త్తుగా ఓడించబోతున్నారని వెల్లడించారు. పేదలు, మహిళల అండతో రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.



పూజలు చేస్తున్న మంత్రి విడదల రజిని

రాష్ట్రంలో గణనీయమైన అభివృద్ధి

గడిచిన అయిదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన చర్యలు రానున్న అయిదేళ్లలో సత్ఫలితాలు ఇస్తాయని, రాష్ట్రంలో నాలుగు పోర్టుల నిర్మాణం పూర్తయి నౌకా వాణిజ్యం ప్రారంభమై గణనీయమైన అభివృద్ధి జరుగుతుందని మంత్రి రజిని వివరించారు.

క్లుప్తంగా

టైరు బండిని ఢీ కొట్టిన ఆటో.. మహిళ మృతి



వేటపాలెం: టైరు బండిని వెనుక వైపు నుంచి ఆటో ఢీకొట్టడంతో మహిళ మృతి చెందిన ఘటన స్థానిక బైపాస్ రోడ్డులో రామన్నపేట రొయ్యల చెరువుల దగ్గర మంగళవారం చోటుచేసుకుంది. వివరాలు.. చల్లారెడ్డిపాలెం గ్రామం కొణిజేటి చేనేతపురి కాలనీకి చెందిన మహిళలు మిరపకాయల కోత కూలి పనుల కోసం ఆటోలో నాగులుప్పలపాడు వెళ్తున్నారు. బైపాస్ రోడ్డులో ఆటో రామన్నపేట రొయ్యల చెరువుల ప్రాంతం వద్దకు వచ్చేసరికి ముందు వెళ్తున్న టైరు బండిని ఢీకొట్టాడు. ఆటోలో డ్రైవర్‌కి ఎడమవైపు కూర్చొని ప్రయాణిస్తున్న షేక్ నసీమా(50)కి పొట్ట దగ్గర కోసుకుపోయింది. మరో మహిళ పద్మ కింద పడటంతో గాయపడింది. వెంటనే 104 సహాయంతో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ నసీమా మృతి చెందింది. ఎస్‌ఐ జీ సురేష్ కేసు నమోదు చేశారు.

ఫుట్‌బాల్ విజేత చీరాల జట్టు



చీరాల రూరల్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక ఎన్ఆర్అండ్‌పీఎం హైస్కూలు క్రీడా మైదానంలో నిర్వహించిన బాపట్ల జిల్లాస్థాయి ఇన్విటేషన్ ఫుట్‌బాల్ పోటీలు ఎంతో ఉత్సాహంగా ముగిశాయి. ఈ పోటీల్లో జిల్లాలోని ఆరు జట్లు పాల్గొన్నాయి. అన్ని జట్లపై మెరుగైన ఆటతీరును ప్రదర్శించిన చీరాల ఫుట్‌బాల్ క్లబ్ జట్టు విజేతగా నిలిచింది. ద్వితీయ స్థానంలో బాపట్ల ఫుట్‌బాల్ క్లబ్ జట్టు నిలిచింది. విజేతలుగా నిలిచిన క్రీడాజట్లకు ముఖ్య అతిథిగా పాల్గొన్న చీరాల డిప్యూటీ తహసీల్దార్ దేవతోటి జీవార్జున్ చేతులు మీదుగా నగదు బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో కూడా మంచి ప్రతిభ చూపాలని సూచించారు. అలానే పోటీల్లో గెలుపోటములను క్రీడాకారులు సమానంగా స్వీకరించినప్పుడే క్రీడా స్ఫూర్తి వెల్లివిరుస్తుందని చెప్పారు. పోటీలకు రిఫరీలుగా దొడ్డా రాజీవ్, యండ్రపాటి రత్నరాజు వ్యవహరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ట్రేడ్‌యూనియన్ అధ్యక్షుడు సల్లూరి అనిల్, కోటి సుధాకర్, కోండ్రు కిరణ్, క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడా జట్లను నగదు బహుమతులను హైమా ఆస్పత్రి అధినేత డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు అందించినట్లు నిర్వాహకుడు దొడ్డా రాజీవ్ పేర్కొన్నారు.

రంజాన్ మాసం.. ఫిత్రాతో ముక్తి మార్గం

- రంజాన్ మాసంలో దాన ధర్మాలకు ప్రాధాన్యం
- ధన, వస్తు రూపంలో పేదలకు సాయం అందజేయాలని ఇస్లాం మత ప్రబోధ

వేటపాలెం: రంజాన్ మాసంలో జకాత్, ఫిత్రా నిర్వహిస్తారు. ఫిత్రా అంటే తనతో పాటు ఇతరులకు సంతోషాన్ని ఇవ్వడం. ఈ నేపథ్యంలో ప్రతి వ్యక్తి పేదలకు దానం చేయాలని ఇస్లాం మతం బోధిస్తుంది. ఒక కుటుంబంలో ఎంత మంది కుటుంబ సభ్యులు ఉంటే అందరి పేరిట పేదలకు దానం చేయాలని సూచించింది. రంజాన్ రోజున ప్రత్యేక నమాజు ఆచరించక ముందే ఫిత్రా చెల్లించాలంటూ ఆదేశించింది. పేదవారు సైతం అందరితో కలిసి పండుగను ఘనంగా జరుపుకోవడానికి దానం ఉపయోగపడుతుంది.

దానం ఏ రూపంలో చెల్లించాలి

సాధారణ స్థితిలో ఉన్న ప్రతి ముస్లిం కుటుంబీకుడు 1750 గ్రాముల గోధుమలు లేదంటే అంత సమానమైన డబ్బులు పేదలకు దానం చేయడమే ఫిత్రా. ఈ ఏడాది మార్కెట్ ధరకు అనుగుణంగా పెద్దలు రూ.90లు నగదు ఖరారు చేశారు. రాగి జావ 3.5 కేజీలు లేదా రూ.245లు నగదు, ఖర్జూరం 3.5 కిలోలు లేదా రూ. 1050లు నగదు కూడా చెల్లించవచ్చు. 52.50 గ్రాముల వెండి లేదా 75 గ్రాముల బంగారం లేదా అంతే విలువైన ఆస్తులు కలిగివుండే ప్రతి ముస్లిం జకాత్‌కు అర్హుడు. తమ సొమ్మును లెక్కకట్టి అందులో నుంచి 2.5 శాతం పేదలకు పంచాలి.



వేటపాలెం పెద్ద మసీదు

70 రెట్ల పుణ్యం..

కల్మా, నవాజ్, రోజా, జకాత్, హజ్ అనేవి ఇస్లాంకు మూల స్తంభాలు. జకాత్ ఇచ్చిన వారి సొమ్మును అల్లాహ్ రక్షించడమే కాకుండా వృద్ధి చేస్తారని మౌల్వీలు చెప్తున్నారు. సాధారణ రోజుల్లో కంటే రంజాన్ మాసంలో జకాత్ ఇచ్చే వారికి 70 రెట్ల పుణ్యం అధికంగా లభిస్తుంది. పరలోకంలో లాభం చేకూర్చుతుందని ముస్లింల ప్రగాఢ విశ్వాసం. జకాత్ ఇవ్వడం వల్ల సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగిపోతాయని నమ్మకం.

ఎవరు చెల్లించాలి.. ఎవరికి చెల్లించాలి

ధనవంతులు కాకపోయినా, కనీస ఆదాయ వనరులు ఉన్నవారు సైతం తమ కంటే పేద వారికి ఫిత్రా చెల్లించాలి. పండుగ నవాజుకు ముందుగా ఇంట్లో సంతానం కలిగితే శిశువు పేరు మీద కూడా దానం చేయాలి. పేద వర్గాలకే కాకుండా పేద విద్యార్థులు చదువుకునే మదర్సాలకు సైతం దానం సమకూర్చవచ్చు.

జకాత్ తప్పని సరి



రంజాన్ మాసంలో ముస్లింలు జకాత్, ఫిత్రా ఇవ్వడం తప్పనిసరి. ఇస్లాంలో జకాత్ ఇవ్వడం కచ్చితమైనది. పంచ నియమాల్లో ఇది ఒకటి. దీనివల్ల అల్లాహ్ వారి ఆరోగ్యాలను కాపాడటంతో పాటు సిరి సంపదలను వృద్ధి చేస్తారు.

– పఠాన్ గౌస్‌ఖాన్, వేటపాలెం

ప్రతి ముస్లిం పాటించాలి



ఫిత్రా దానాన్ని ప్రతి ముస్లిం కచ్చితంగా పాటించాలంటూ ఇస్లాం నిర్దేశించింది. ఉపవాస దీక్ష సమయంలో దీక్షాపరుడి చెడు తలంపు, చెడు ఆలోచనలు, నోటి నుంచి వెలువడే అసత్యాలు వంటి పొరపాట్లన్నీ క్షమార్హం అవుతాయంటూ మహ్మద్ ప్రవక్త చెప్పారు.

– షేక్ సుభానీ, వేటపాలెం

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకుందాం

వేమూరు అసెంబ్లీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు

వలివేరు(వేమూరు): సంక్షేమ రథసారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు కోరారు. చుండూరు మండలం వలివేరులో ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బడుగు, బలహీన వర్గాల ప్రజలను అనేక సంక్షేమ పథకాలు ద్వారా ఆదుకోవడం జరిగిందని చెప్పారు. టీడీపీ హయాంలో సంక్షేమం కుంటుపడిదని చెప్పారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బాపట్ల లోక్‌సభ అభ్యర్థి నందిగం సురేష్‌ను, తనను గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజలకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన మేలు గత ప్రభుత్వాలు చేయలేదన్నారు. కార్యక్రమంలో సర్పంచి పంది పాటి ఏసు, జెడ్పీటీసీ సభ్యురాలు దాట్ల సౌజన్య, పార్టీ నాయకులు గాదె శివరామకృష్ణా రెడ్డి, వుయ్యూరి అప్పిరెడ్డి, అమర్తలూరు ప్రవీణ్, పార్టీ మండల అధ్యక్షుడు అన్నపురెడ్డి రాఘరామిరెడ్డి, ఎ.వీరారెడ్డి, సిహెచ్.సాంబశివరావు, ఎంపీటీసీ గాజులవర్తి ఎస్తేరిరాణి, ఉప్పల వెంకటరామరెడ్డి, అమర్తలూరు సాంబశివరావు, మాజీ సర్పంచి జాలాది రమేష్, ఉపసర్పంచి సత్యనారాయణ, వివిధ గ్రామల సర్పంచులు నాగేశ్వరావు, సర్పంచ్ మంచికలపూడి దాసు, కంఠమనేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.



వలివేరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వరికూటి అశోక్‌బాబు

వైభవంగా ఉగాది వేడుకలు

రేపల్లె రూరల్: తీపి, చేదు, కష్ట, సుఖాల మేళవింపే జీవితమని, ఆ పరమార్థాన్ని తెలియజేసే పండుగే ఉగాది అని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. ఉగాదిని పురస్కరించుకుని దత్తాత్రేయ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో రూపొందించిన శ్రీ క్రోధి నామ సంవత్సర నూతన క్యాలెండర్‌ను మంగళవారం సమాఖ్య సభ్యులతో కలిసి ఆయన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. తొలుత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో దత్తాత్రేయ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో పండితులు అప్పాజ్యోస్యుల దక్షిణామూర్తి పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షుడు వడ్లమూడి ఉదయప్రసాద్, కార్యదర్శి పీఎస్‌బీ శర్మ, కోశాధికారి విజయసారథి, గౌరవాధ్యక్షుడు సీవీ మోహనరావు, సభ్యులు కొండవీటి అగస్త్యశాస్త్రి, దివి హరికుమార్, లక్ష్మణశర్మ, రామకృష్ణ, రంగనాథచార్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పండిత సత్కారం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



రేపల్లెలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు

ఆకట్టుకున్న ఉగాది కవి సమ్మేళనం

అద్దంకి రూరల్: క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా మంగళవారం రాత్రి సృజన సాహితీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనం అందరిని ఆకట్టుకుంది. ఈసమ్మేళనం స్థానిక కమేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించారు. తెలుగుభాషకు, తెలుగు సాహిత్యానికి, తెలుగు మాటకు అఖండ గౌరవం సిద్ధించాలని కవులు ఆకాంక్షించారు. మన సంస్కృతి సంప్రదాయాలను ఉగాది పండగ తెలుగువారికి ప్రత్యేకమైనదిగా అభివర్ణించారు. కార్యక్రమంలో సృజన అధ్యక్షుడు గాడేపల్లి దివాకరదత్తు, రుద్రయ్య, రావూరి రంగయ్య, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, లక్కరాజు శ్రీనివాసరావు, ఆర్ రాఘవరావు, పాలపర్తి జ్యోతిష్మతి, యనమండ్ర వరలక్ష్మి, మహమ్మద్ రఫీ, సాహితీ మిత్రులు పాల్గొన్నారు.



కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు, మిత్రులు

ధర్మ రక్షణే సమాజ సంరక్షణ

జస్టిస్ డాక్టర్ బి.శివ శంకరరావు

గుంటూరు ఎడ్యుకేషన్: ధర్మాన్ని రక్షించడమంటే సమాజాన్ని రక్షించడమేనని ఏపీ హైకోర్టు జ్యుడీషియల్ ప్రివ్యూ న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ బి.శివ శంకరరావు పేర్కొన్నారు. మంగళవారం ఏకాదండయ్య పంతులు చారిటీస్ ఆధ్వర్యంలో అమరావతి రోడ్డులోని హిందూ ఇంజినీరింగ్ కళాశాలలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ శివ శంకరరావు మాట్లాడుతూ భారతీయ ఖగోళ శాస్త్రం సశాస్త్రీయమైనదనీ, మిడిమిడి జ్ఞానంతో ధర్మాన్ని తప్పుపట్టే కాలం నడుస్తోందన్నారు. దశాబ్దాల క్రితమే వందల కోట్ల రూపాయల ఆస్తులను సమాజ హితం కోసం తన వీలునామా ద్వారా బహుముఖ సేవలకు వ్యవస్థీకరించిన దార్శనికుడు ఏకాదండయ్య పంతులు అని ప్రశంసించారు. ప్రముఖ న్యాయవాది, ట్రస్టీ కోటంరాజు శేష చంద్రమౌళీశ్వరరావు అధ్యక్షత వహించిన సభలో రాళ్లబండి వీఎస్ఆర్ శర్మ పంచాంగ శ్రవణం, పండితులు వేద పారాయణం చేశారు. అదే విధంగా పంచాంగ శ్రవణ పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం హిందూ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్, తంత్రశాస్త్ర పరిశోధనాచార్యులు డాక్టర్ వై.గౌరీ శంకర్‌ను అతిథులు ఘనంగా సత్కరించారు. డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి, పి.దత్త ప్రసాద్, డాక్టర్ దీవి హరిప్రసాద్, వర్కింగ్ ట్రస్టీ కొండూరి నందకిషోర్, ట్రస్టీలు కేఎస్ఆర్ కుటుంబరావు, భట్రాజు కృష్ణ కిషోర్, కేసానుపల్లి వెంకట శ్రీరామ సుబ్బారావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాసు వెంకటరెడ్డి, న్యాయవాది బ్రహ్మానందరెడ్డి, పాల్గొన్నారు.



గౌరీ శంకర్ దంపతులను సత్కరిస్తున్న జస్టిస్ శివ శంకరరావు తదితరులు

బోడవాడ చేరుకున్న రేవంత్ మృతదేహం



పర్చూరు(చినగంజాం): ఇటీవల అమెరికాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆచంట రేవంత్(24) మృతదేహాన్ని స్వగ్రామం బోడవాడ తీసుకొచ్చారు. దీంతో గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి. ఆచంట రేవంత్ చెన్నైలో బీటెక్ పూర్తి చేసుకొని ఎంఎస్ కోసం అమెరికా వెళ్లాడు. ఈ నెల 2వ తేదీన అమెరికాలో చోటుచేసుకున్న కారు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయాడు. బుధవారం ఆయన మృత దేహం స్వగ్రామానికి చేరుకోవడంతో బంధువుల రోదనలు మిన్నంటాయి. రేవంత్ తల్లిదండ్రులకు ఒక్కడే కుమారుడు కావడంతో తండ్రి రఘుని ఓదార్చడం ఎవరి తరం కాలేదు.

ఇంగ్లిష్ స్పీకింగ్‌లో ఉచిత శిక్షణ

'మేధా ఇన్‌స్టిట్యూట్' ఫౌండర్ చిరంజీవి వెల్లడి

సాక్షి, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్కారీ స్కూళ్లలో ప్రాథమిక విద్య నుంచి ఇంగ్లిష్ మీడియాన్ని అందుబాటులోకి తీసుకురావడం ప్రశంసనీయమని 'మేధా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లిష్' వ్యవస్థాపకుడు, చీఫ్ కోచ్ డాక్టర్ ఎ.చిరంజీవి అభిప్రాయపడ్డారు. విద్య, ఉద్యోగం, వ్యాపారం.. ఇలా ఏ రంగంలోనైనా ఇంగ్లిష్‌పై పట్టున్న వారికే అవకాశాలు మెరుగ్గా ఉంటున్నాయని చెబుతూ.. ఆసక్తి ఉన్నవారి కోసం తమ సంస్థ ఉచితంగా ఇంగ్లిష్ స్పీకింగ్ కోర్సును అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 'మా ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేసి 30వ వార్షికోత్సవం సందర్భంగా ఈజీ ఇంగ్లిష్ కార్యక్రమాన్ని తలపెట్టి, ఆన్‌లైన్లో ఉచిత క్లాసు అందజేస్తాం.' అని చెప్పారాయన. ఈజీ ఇంగ్లిష్ ద్వారా స్పోకెన్ ఇంగ్లిష్ మాత్రమే కాకుండా దాదాపు 9 రకాల అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ నెల రెండో వారం నుంచి తరగతులు ప్రారంభిస్తామన్నారు. 'ఈ కోర్సుకు ఆసక్తి ఉన్న ఎవరైనా రిజిస్టర్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ కోసం దిగువ ఇచ్చిన క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసుకుంటే చాలు. వారి మొబైల్‌కు రిజిస్ట్రేషన్ లింకు వస్తుంది. లేని పక్షంలో 98660 06662 ఫోన్ నంబరుకు వాట్సాప్ ద్వారా వివరాలు పంపినా వారి మొబైల్ ఫోన్‌కు లింకును పంపిస్తాం'' అని వివరించారు. అభ్యర్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెల 12వ తేదీ వరకు కొనసాగుతుందని, ఆ తర్వాత తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు.

ఘనంగా బాజీబాబా ఉరుసు మహోత్సవం

పెదకాకాని: పెదకాకాని సయ్యద్ బాజీ షహీద్ అవులియా దర్గా 536వ ఉరుసు మహోత్సవం రెండో రోజు మంగళవారం ఘనంగా జరిగింది. రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. సాయంత్రం ప్రత్యేక ప్రార్థనలతో ఉత్సవం ముగిసింది. రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో బోర్డు అసిస్టెంట్ సెక్రటరీ సయ్యద్ ఆదం షఫీ, ఈఓ షేక్ ముక్తార్ బాషా ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్గా ఉరుసు మహోత్సవం సాంప్రదాయ పద్ధతిలో భాగంగా పెదకాకాని పొలిమేర సెంటర్ నుంచి ప్రత్యేక చాంధిని అలంకరణలో గంధం బిందెలతో సోమవారం రాత్రి ప్రారంభమైన బాజీ బాబా వారి గుఱ్ఱం ఊరేగింపు వెనిగండ్ల, పెదకాకాని పురవీధుల్లో కొనసాగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు బాజీ బాబా వారి గుఱ్ఱానికి మిఠాయిలు, పండ్లు తినిపించారు. కొబ్బరికాయలు, పూలు, గంధం సమర్పించారు. బాబా వారి గుఱ్ఱం దర్గాలోకి చేరుకోగానే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, భక్తులకు గంధం పంపిణీ చేశారు. గంధం పంపిణీ సందర్భంగా అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు ఒక్కసారిగా ఎగబడటంతో పరిస్థితిని పోలీసులు అదుపులోకి తెచ్చారు. ఫకీర్ల సన్నాయి వాయిద్యాలు, బ్యాండ్ మేళాలు, కనక తప్పెట్లు, బాణ సంచా వెలుగుల్లో ఉరుసు అత్యంత వైభవంగా జరిగింది. వీధుల్లో గ్రామోత్సవాన్ని స్వాగతించిన భక్తులు..తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. వక్ఫ్ బోర్డు అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉరుసు విజయవంతం కావడానికి సహకరించిన పోలీసు, పంచాయతీ, ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రతి ఒక్కరికి వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్, దర్గా ఈఓ షేక్ ముక్తార్ బాషా కృతజ్ఞతలు తెలిపారు. దర్గా ప్రాంగణమంతటా విద్యుత్ కాంతులతో కళకళలాడింది. ఉరుసు మహోత్సవంలో పొన్నూరు నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ బాజీ బాబా దర్గాకు చేరుకుని, ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.



పెదకాకాని బాజీబాబా దర్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న అంబటి మురళీకృష్ణ

సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక ఉగాది



డాక్టర్ ధూళిపాళ్ల మహా దేవమణికి క్రోధి నామ సాహితీ పురస్కారం అందజేస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్, కలెక్టర్ వేణుగోపాలరెడ్డి



పురస్కారం అందుకున్న సినీ గేయ రచయిత చంద్రబోస్, పక్కన న్యాయమూర్తులు యు.దుర్గాప్రసాద్, కృష్ణమోహన్, కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

హైకోర్టు న్యాయమూర్తి, జస్టిస్ యు.దుర్గాప్రసాద్

పాతగుంటూరు: తెలుగు సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక ఉగాది అని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సాహితీ సమాఖ్య, ఠాగూర్ మెమోరియల్ థియేటర్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా 27 వసంతాల సాహితీ వసంతోత్సవం వైభవంగా నిర్వహించారు. విష్ణు సహస్ర నామ పారాయణం, నాదస్వర కచేరి, వేద పఠనం, గుదిమెళ్ల కూర్మనాథ స్వామి పంచాంగ శ్రవణం చేశారు. పి.హర్షిని, కె.లాక్షణ్యాంజలి, ఆర్. నవ్య పావని శ్రీరామ గానం చేశారు. సభకు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ యు.దుర్గా ప్రసాద్, బొప్పూడి కృష్ణమోహన్, దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయం కార్యనిర్వాహకులు కె.ఎస్. రామారావు పాల్గొన్నారు. జస్టిస్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ కళలను ఎందుకు ఆదరించాలో వివరించారు. 'మన కళల్ని.. మనం విస్మరించడం వల్లనే దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. ఈ విషయాన్ని యువత గ్రహించాలి.' అని అన్నారు. ప్రతి జాతి, దేశం ఆర్థిక ప్రగతితోపాటు కళలను ప్రోత్సహించాలన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. సంస్కృతి సంప్రదాయాలను ప్రోత్సహించేందుకు ఇలాంటి వేదికలను ఏర్పాటు చేస్తున్న సాహితి సమాఖ్య కృషి అభినందనీయమన్నారు. చిన్నతనం నుంచే చట్టాలను పాటించేలా పిల్లలను ప్రోత్సహించాలని న్యామూర్తి సూచించారు. ఇలాంటి వేదికలపై సాహితీ మూర్తులను సత్కరించుకోవడం శుభపరిణామమని ఆయన అన్నారు. జస్టిస్ కృష్ణ మోహన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎలా నడుచుకోవాలో తెలియజేసే శుభదినం ఉగాది అని పేర్కొన్నారు. అనంతరం సుప్రసిద్ధ పండితులు, అవధాని డాక్టర్ ధూళిపాళ్ళ మహా దేవమణికి క్రోధి నామ సాహితీ పురస్కారం ప్రదానం చేశారు. ఆస్కార్ అవార్డు గ్రహీత, సినీ గేయ రచయిత చంద్రబోస్‌కు ఆత్మీయ సత్కారం చేశారు. చంద్రబోస్ మాట్లాడుతూ.. 96 ఏళ్ల ఆస్కార్ చరిత్రలో తెలుగు పాటకు అవార్డు దక్కడం.. అది కూడా తన పాటకు లభించడం ఎంతో ఆనందం కలిగించిందన్నారు. తన పాటలను ఆదరిస్తున్న అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. సాహితీ సమ్మేళనంలో కేంద్ర సాహిత్య అకాడమీ సరస్వతి సమ్మాన్ కె.శివారెడ్డి, పండితులు మహాదేవమణి, చంద్రబోస్, కవి డాక్టర్ అందేశ్రీ,, శతావధాని డాక్టర్ బులుసు అపర్ణ, యువ అవధాని ఉప్పలదడియం భరత శర్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జస్టిస్ యు.దుర్గాప్రసాద్



మాట్లాడుతున్న జస్టిస్ కృష్ణమోహన్

వేదపండితులకు సత్కారం



గుంటూరు వెస్ట్: ఉగాది పండగ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి మంగళవారం కలెక్టరేట్‌లో వేద పండితులు, పూజారులను ఘనంగా సత్కరించారు. వారి ఆశీర్వాదం తీసుకున్నారు. దుస్తులు, పండ్లతో పాటు ఒక్కొక్కరికి రూ.10,116ల నగదు అందజేశారు.



పంచాంగ శ్రవణంలో ఆలయ ఈవో రామకోటిరెడ్డి, భక్తులు



తిరువంజనోత్సవంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారు

వైభవంగా ఉగాది మహోత్సవం

నృసింహస్వామి ఆలయానికి బారులు తీరిన భక్తులు

మంగళగిరి: నగరంలో వేంచేసి ఉన్న లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ఉగాది ఉత్సవాలను మంగళ వారం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి తిరువంజనోత్సవం చేశారు. అనంతరం శాంతి కల్యాణం నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం మధ్యాహ్నం శనగల శేషాంజనేయ గోపాల్ పంచాంగ శ్రవణం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం సాయంత్రం బంగారు గరుడోత్సవం, గులాబి పుష్పాలతో సహస్రనామార్చన, అద్దాల మహల్ పవళింపు సేవలతో ఉగాది ఉత్సవాలు వైభవంగా ముగిశాయి.